# ఫిషింగ్ ఎటాక్‌లపై కస్టమర్‌లకు ఆర్‌బిఐ చేస్తున్న ముఖ్యమైన సూచన

- <u>రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా నుంచి పంపుతున్నట్లుగా చెప్పుకునే ఫిషింగ్ ఇ–మెయిల్స్‌కి స్పందించవద్దు.</u>

- ''బ్యాంకు వివరాలను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకోవలసిందిగా బ్యాంకు కస్టమర్‌లను ఆహ్వానిస్తున్నట్లుగా'' తన పేరుతో ఇ–మెయిల్స్ పంపుతున్నారనే విషయం రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా దృష్టికి వచ్చింది.

- ఇలాంటి ఇ–మెయిల్స్ వేటినీ తాము **పంపలేదని** రిజర్వు బ్యాంకు స్పష్టంచేసింది. ఏ ఉద్దేశం కోసం కూడా బ్యాంకు అకౌంట్ వివరాలను సమర్పించవలసిందిగా రిజర్వు బ్యాంకు లేదా బ్యాంకులు ఎప్పుడూ కమ్యూనికేషన్ జారీచేయవు. **ఇలాంటి ఇ–మెయిల్స్‌కి స్పందించవద్దని మరియు ఏ ఉద్దేశం కోసం కూడా బ్యాంకు అకౌంట్‌ల వివరాలను తెలియజేయవద్దని ప్రజలందరికీ రిజర్వు బ్యాంకు విజ్ఞప్తి చేస్తోంది.**

- మోసపూరిత లేఖలు, ఇమెయిల్స్, ఎస్‌ఎంఎస్‌లు మొదలైన వాటి ద్వారా కూడా ప్రజలకు ఆకర్షణీయమైన ఆఫర్‌లు వస్తుంటాయి. ఇలాంటి ఆఫర్‌లు నిజమైనవని నమ్మించేందుకు, తరచుగా రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా లాంటి కొన్ని పబ్లిక్ అథారిటీల మాదిరిగా కనిపించే లెటర్‌హెడ్‌లు/వెబ్‌సైట్‌ల నుంచి పంపిస్తుంటారు. ఆఫర్‌లను ఇలాంటి అథారిటీస్ యొక్క టాప్ ఎగ్జిక్యూటివ్‌లు/సీనియర్ అధికారుల సంతకాలతో పంపుతుంటారు. అయితే, అధికారుల పేర్లు మాత్రమే కరెక్టు అయివుండొచ్చు, కానీ సంతకాలు మాత్రం నకిలీవే. ఆఫర్ డాక్యుమెంటులో రిజర్వు బ్యాంకు/పబ్లిక్ అథారిటీస్‌లో ఏదో ఒక విభాగంలో పనిచేస్తున్న ఆర్‌బిఐ అధికారి యొక్క సంప్రదింపు వివరాలు ఉంటాయి. **విదేశాల నుంచి డబ్బు అందిస్తామంటూ ఇలా వచ్చే ఆఫర్‌లకు ఏ విధంగానూ స్పందించవద్దంటూ ప్రజలను రిజర్వు బ్యాంకు హెచ్చరిస్తోంది.**

- **తెలియని సంస్థల నుంచి ఇచ్చే ఇలాంటి స్కీమ్‌లు/ఆఫర్‌లలో పాల్గొనడం ద్వారా రెమిటెన్స్ ఏదీ చేయవద్దని కూడా ప్రజలను హెచ్చరిస్తోంది,** ఎందుకంటే ఇలాంటి రెమిటెన్స్‌లు అక్రమమైనవి మరియు భారతదేశ పౌరుడు ఎవరైనా భారతదేశం వెలుపల ఇలా ప్రత్యక్షంగా/పరోక్షంగా డబ్బులు సమీకరించడం మరియు ఇలాంటి చెల్లింపులు జరపడం/రెమిట్ చేయడం ఫారెన్ ఎక్స్‌ఛేంజ్ మేనేజ్‌మెంట్ చట్టం, 1999 ఉల్లంఘన కింద క్రిమినల్ చర్యలు ఎదుర్కోవడానికి బాధ్యులవుతారు. ఇలాంటి ఆఫర్‌లు మోసపూరితమైనవి మరియు ఇలాంటి ఆఫర్‌లు అందినప్పుడు లేదా ఇలాంటి ఏదైనా మోసానికి గురైనప్పుడు వెంటనే స్థానిక పోలీసులకు ప్రజలు ఫిర్యాదు చేయాలి.

- **రిజర్వు బ్యాంకు ఏ రూపంలోనూ ఏ రకంగానూ డబ్బు ఏర్పాటుచేయదు, మరియు ఇలాంటి బోగస్ కమ్యూనికేషన్‌కి స్పందించి రెమిట్ చేసిన డబ్బును తిరిగిరాబట్టుకునేందుకు ఏ విధంగానూ బాధ్యత వహించదు.**



హెచ్ డి ఎఫ్ సి బ్యాంకు
మేము అర్థం చేసుకుంటాం మీ ప్రపంచాన్ని